# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 28 సెప్టెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08


## పేద ప్రజల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదు

- ఎంపీ ఈటెల రాజేందర్



**అల్వాల్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** కెసిఆర్ ప్రభుత్వ పనితీరు తెలుసుకోవడానికి ఆరేళ్ల సమయం పడితే రేవంత్ రెడ్డి పాలన తెలుసుకోవడానికి కేవలం ఆరు నెలల్లోనే ప్రజలకు తెలిసిపోయింది ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం హై డ్రామా చేస్తుందని అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా లక్షల కోట్లు పెట్టి మూసి సుందరీకరణ చేస్తానంటూ , స్థానికుల గూడు చెదరగొట్టే కార్యక్రమం ప్రభుత్వం చేస్తుందని ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. శు క్రవారం అల్వాల్ జొన్న బండ వాసుల కోరిక మేరకు జొన్న బండ కాలనీలో పాత్ర యాత్ర నిర్వహించిన ఎంపీ ఈటెల రాజేందర్ కు జొన్న బండ వాసులు తమ సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏండ్లు నుండి దశాబ్ద కాలాల నుండి స్థిరా నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్నామని నేడు అకస్మాత్తుగా ప్రభుత్వ యంత్రగం సర్వేల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారంటూ జొన్న బండ వడ్డెర వాసులు ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకోవచ్చారు. ఈ నోటీసులకు ఎవరు భయపడవలసిన అవసరం లేదని తాను అండగా ఉంటానని జొన్న బండ వడ్డెర వాసులకు కాలనీవాసులకు అక్కడ ఉన్న వారికి ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. శని ఆదివారాలు సెలవు దినాలు చూసుకుని నిజాం సర్కార్ కంటే దుర్మార్గంగా కూల్చివేతలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కోసమే ఉంటది, ఇందిరమ్మ ఇల్లు కట్టించమనే చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ , పేదలు కట్టుకున్న ఇళ్లకు ఎమ్మార్వో లతో నోటీసులు ఇప్పించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపి, మాణిక్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, కొండయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు

## భావి తరాలకు స్ఫూర్తి దాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

- కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను విస్మరించిన గత ప్రభుత్వం
- ఎమ్మెల్యే, కవ్వంపల్లి సత్యనారాయణ, పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్) :** స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి అద్యం పోసిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన పదవిని త్యాగం చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ నేడు జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ తో పాటు బీసీ సెల్ నాయకులు, బీసీ, పద్మశాలి కుల సంఘాల నేతల సమక్షంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మూడు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్రం కోసం తన ఆస్తిని, పదవిని, తన ప్రాణాన్ని వదులుకున్న కొండా లక్ష్మణ్ బాపూజీ మరణించిన రోజు కూడా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చూడటానికి కూడా రాకపోవడం విచారకరం. తెలంగాణ రాష్ట్ర ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ కొండా లక్ష్మణ్ బాపూజీ మరణం వార్త విన్న వెంటనే వారికి నివాళులర్పించడం జరిగింది. నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహించి త్యాగమూర్తుల గొప్పదనాన్ని భావితరాలకు తెలియజేసే ప్రయత్నం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్నారెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి చెర్ల పద్మ, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం, పిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజమల్లయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాముడి రాజిరెడ్డి, కంకణాల అనీల్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి, పోరాండ్ల రమేష్, కుర్ర పోశయ్య, గంగుల దిలీప్, కీర్తి కుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనరేట్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్ ) :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎఆర్. అనోక్ జై కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన వారిలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్ అడ్మిన్ , శ్రీధర్ రెడ్డి సంక్షేమం లతో పాటు మినిస్టరియల్ సూపరింటెంట్లు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది వున్నారు.



## పేదలకు వరం సీఎం సహాయనిధి

- సీఎం సహాయ నిధి పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** రెచపల్లి గ్రామానికి చెందిన వెంకట సాయి కి మంజూరైన 10వేలు, లత కు ప్రభుత్వం మంజూరు చేసిన 19 వేల రూపాయల సిఎం సహాయ నిధి చెక్కులను, పోతారం గ్రామానికి చెందిన పెద్ద గంగారాం కి మంజూరైన రూ. 7500 రూపాయల సిఎం సహాయ నిధి చెక్కును శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ సర్పంచ్ నారాయణ రావు,కౌన్సిలర్ కూతురు రాజేష్,నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్, కత్రోజ్ గిరి, రామకృష్ణ రెడ్డి, కచ్చు హరీశ్, శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- మున్సిపల్ పార్క్‌లో శ్రమదానం చేసిన చైర్మన్ కమిషనర్



**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా కొత్త మునిసిపల్ ఆఫీస్ పార్క్ లో శ్రమదానం కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పార్కు లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించినట్లు వారు తెలిపారు. పార్కులో తిను బండరాలను, చెత్తను విచ్చలవిడిగా వేయకుండా చెత్త డబ్బాలో వెయ్యాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా రక్షించుకోవచ్చు అని పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్,మునిసిపల్ అధికారాలు కార్యాలయ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులు బీమా పాలసీలు తప్పనిసరి చేయించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి




**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** జిల్లాలోని పారిశుధ్య కార్మికులు అందరూ జీవన జ్యోతి, సురక్ష యోజన భీమా పాలసీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 162 మంది పారిశుధ్య కార్మికుల కు వైద్య పరీక్షలు నిర్వహించి, భీమా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టులు వచ్చాక అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగాజిల్లాలోని అన్నిమున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు అందరూ వైద్య పరీక్షలు చేయించుకొని భీమా పాలసీ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం 350 రూపాయలు కట్టడం వల్ల కార్మికునికి ఒక భీమా భరోసా కల్పిం చినట్లు అవుతుందన్నారు. ఏదైనా అకస్మాత్తుగా ప్రమాదం జరిగితే కార్మికుని కుటుంబం భీమా వల్ల లబ్ధి పొందవచ్చు అన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య విషయమై వ్యక్తిగత పుస్తకం ఇవ్వడం జరుగుతుందని, తద్వారా కార్మికునికి ఎప్పుడు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా సులువుగా వైద్యం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్య పరీక్షలు, భీమా సౌకర్యం పారిశుధ్య కార్మికులు అందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ పి. మహేష్ మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే వనపర్తి జిల్లా ఆరోగ్యంగా పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. అందుకే పారిశుధ్య కార్మికుల ఆరోగ్య నిమిత్తం ప్రతి నెల హెల్త్ క్యాంపు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ వి.కృష్ణ, కౌన్సిలర్లు, పారిశుధ్య కార్మికులు, లీడ్ బ్యాంక్ సిబ్బంది, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి

# కొండా లక్ష్మణ్ బాపూజీ

- **కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు**



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్) :** కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఘన నివాళులు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది,లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మెచ్చుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, కమిషనర్ వెనుమదవ్,, ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,,మున్సిపల్ సిబ్బంది ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బహుభాషా కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడుగా, అనంతర కాలంలో తెలంగాణ స్వయంపాలన కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలితరం ఉద్యమనేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి అజరామరమని అన్నారు. రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు తెలంగాణ సోయి కలిగిన ప్రతి ఒకరికీ ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగర బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- **నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్**



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్ ) :** స్వాతంత్ర సమరయోధుడు తొలి దశ తెలంగాణ పోరాట యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మహనీయుని విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు గారు కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ గారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నగర మైనారిటీ అధ్యక్షులు షౌకత్ 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్ 14 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి 5వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అస్మత్ అలీ 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెల్లోజీ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు అనుమల్ల ఉమశంకర్ మైనార్టీ నాయకులు నయీమ్ గారు పాల్గొన్నారు.

## హుజురాబాద్ సబ్ కోర్టు పీపీగా రాజిరెడ్డి

- **కనుకుల గిద్దె గ్రామ వాసికి దక్కిన అరుదైన గౌరవం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ (సబ్ కోర్టు ) అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా గౌరు రాజి రెడ్డి ని నియమిస్తూ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కోర్టులో అడిషనల్ పి పి గా ఉన్న శరత్ ను పదోన్నతి పై కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టుకు బదిలీ చేసారు. కరీంనగర్ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు అడిషనల్ పీపీ గా ఉన్న రాజిరెడ్డి ని ఇక్కడ ఇంచార్జ్ గా నియామకం జరిపారు. కరోనా సమయంలో రాజిరెడ్డి ఇంచార్జ్ అడిషనల్ పీపీ గా ఇక్కడ ఏడాదిన్నర పాటు పనిచేసారు.,ఈయన స్వగ్రామం హుజురాబాద్ మండలం కనుకులగిద్ద కావడం గమనార్హం.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాల కోసం కృషి

- **మోతె వెంకట్ రెడ్డి**




**అల్వాల్, సెప్టెంబర్ 27( నినాదం న్యూస్):** అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు వచ్చే విధంగ కృషి చేయనున్నట్లు టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి అధ్యక్షతనఈ కార్యక్రమానికి రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం ఉందని, దీనికి ప్రెస్ అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గాల్లో కనీసం 5యేళ్ళ అనుభవం ఉన్న జర్నలిస్టుల నుండి సమాచారం సేకరించేందుకు నియోజక వర్గాల వారిగా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి.బాలరాజు, వెంకట్రాంరెడ్డిలు మాట్లాడుతూ.అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందు ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడ జర్నలిస్టులకు ప్రత్యేక జీ.వో క్రింద ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ముందుకు రాలేదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకునే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం వచ్చే విధంగా కృషి జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి జర్నలిస్టు ఏదో ఒక్క చోటు మాత్రమే దరఖాస్తును అందజేయాలని, సొసైటిలో ఉన్నట్లైతే వాటి నుండి ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు శనివారం సాయంత్రం లోపు దరఖాస్తు ఫారాలను పూర్తి అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే గ్రామీణ విలేఖర్ల సంక్షేమ కమిటి రాష్ట్ర సభ్యులు ఎన్.బాలరాజు, జిల్లా కోశాధికారి భిక్షపతి, భాస్కర్ రెడ్డి, రాములు, వెంకటేష్, పాత్రికేయులు వై.విశాల్ యాదవ్, గోన సన్నెల్ రెడ్డి, మోహన్ రావు, రాయుడు, లవ కుమార్, శివకుమార్, శ్రీకాంత్, రమణారెడ్డి, రవి యాదవ్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ

- **అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**జగిత్యాల, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని ఆయన ఎంతో ఆకాక్షించారని అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు. శుక్రవారం కలెక్టరెట్ ప్రాంగణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి లక్ష్మణ్ బాపూజీ సేవలు నిరుపానమైనవని, స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని ఆయన ఎంతోయ్ ఆకాక్షించారని,తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిన మహోన్నతమైన వ్యక్తి అని,తెలంగాణ త్యాగశీలుల్లో మొదటి వ్యక్తిగా వారు ఎప్పుడు నిలిచి ఉంటారని,తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపడమే బాపూజీకి మనం అందించే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, కలెక్టరెట్ ఏ. ఓ. హన్మంత రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ పరపతి సంఘం 68వ వార్షిక మహాసభ

- **సభ్యులకు 3 కోట్ల బోనస్ పంపిణీ**
- **మహాసభలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టిన అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి**



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** ప్రతి సంవత్సరం దసరాకు రైతులకు చెల్లించే విధంగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రూ .3 కోట్ల బోనస్ ను అక్టోబర్ 4 నుంచి పంపిణీ చేయనున్నట్లు ముల్కనూర్ సొసైటీ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మండలంలోని ముల్కనూర్ సొసైటీ సంఘ పారాబాయిల్డ్ రైస్ మిల్ ఆవరణలో ముల్కనూర్ సొసైటీ 68వ వార్షిక మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వివిధ పంటలకు గాను రూ.3 కోట్ల బోనస్ రూపేనా చేయనున్నట్లు తెలిపారు. ముల్కనూర్ సొసైటీ సభ్యులకు 2023-2024 వార్షిక సంవత్సరంలో రూ. 150 కోట్ల అప్పులు ఇచ్చినట్లు తెలిపారు. పంట మాఫీ కింద 134 మంది సభ్యులకు లక్ష 50 వేల చొప్పున రూ.1 కోటి మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనం కింద 80 మంది విద్యార్థులకు రూ.13 లక్షలు అందించామని, వృద్ధాప్య పింఛన్ 697 మంది సభ్యులకు రూ.60 లక్షల పింఛన్ ఇప్పటి వరకు అందజేసినట్లు వివరించారు. వృద్ధాప్య పింఛన్ రూ.800 నుండి రూ.1000 పెంచినట్లు తెలిపారు. సంఘ సభ్యుల దహన సంస్కారాల నిమిత్తం 168 మంది సంఘ సభ్యులు చనిపోగా రూ.26 లక్షల అందజేశామన్నారు. సొసైటీ రూ .400 కోట్ల వ్యాపారం చేయగా రూ.7 కోట్ల 70 లక్షల నికర లాభంలో ఉన్నట్లు తెలిపారు. సభ్యుల సహకారంతోనే సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జనరల్ మేనేజర్ ఎం.రామ్ రెడ్డి, సంఘ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఎదుట ఆరుగురు నింధితుల బైండోవర్



**బెల్లంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్ ) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆరుగురు నిందితులను తాహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.ఈ నెల 26న నెన్నెల పోలీస్ స్టేషన్ లో నమోదైన గంజాయి సరఫరా కేసులో ఉన్న 6గురు నిందితులను భవిష్యత్తులో సత్ప్రవర్తనతో మెలగాలని తహసిల్దార్ ఎదుట బైండోవర్ చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. నెన్నెల మండలంలో గంజాయి అమ్మినా,సేవించిన వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా గంజాయి అమ్మి నా,సేవించినా అలాంటి వారి వివరాలు స్థానిక ప్రజలు బాధ్యతాయుతంగా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదెలు కుమార్ అధ్యక్షతన కళాశాల యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడారు. పర్యాటక రంగం ప్రాముఖ్యతను వివరించారు. పర్యాటక రంగంలో యువత కు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, విద్యార్థులు పర్యాటక రంగంలో లభించే ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు .శ్రీలంక ,మలేషియా, మాల్దీవులు, థాయిలాండ్ లాంటి దేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి ఉన్నాయని ఆయన తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి తో దేశాభివృద్ధి ముడిపడి ఉందన్నారు . ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజేంద్ర0, అధ్యాపకులు డాక్టర్ ఈ రవి, కె మాధవి ,ఎల్ రవీందర్, రాజ్ కుమార్, రవి ప్రకాష్, శ్రీనివాస్, సాయి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **ఇప్పలపల్లిలో మెగా హెల్త్ క్యాంప్**



**మంథని సెప్టెంబర్ 27( నినాదం న్యూస్) :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సురేష్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండలం లోని ఇప్పలపల్లి గ్రామ%శీ% లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్ అధికారి ఎంఎల్ హెచ్ పి బియ్యాన్ని లావణ్య కామ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దేవరకొండ ప్రమీల గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఓపీ గా 74 మందిని చూడగా 38 మందికి మలేరియా పరీక్షలు 28 మందికి రాండమ్ బ్లడ్ షుగర్.బిపి టెస్టులు చేయగా 6 మందికి ఉన్నాయని తెలిపారు. అందరికీ ఆరోగ్య విద్యా బోధన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ ఆంటీ లార్వా దోమల నివారణ వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు . అనంతరం మందులు పంపిణీ చేయడంతో పాటు జ్వరాలు ఉన్న వారికి రక్త నమూనాల సేకరించారు. వారి వెంట పబ్లిక్ హెల్త్ నర్స్. గ్రేస్మనీ, హెల్త్ సూపర్ వైజర్ రమాదేవి, సిబ్బంది శృతి, దుర్గమ్మ,సరిత, జయ, విజయలక్ష్మి ఉన్నారు.

# ఆత్మ రక్షణ నైపుణ్యాలే అమ్మాయికి జీవితకాల మాన ప్రాణ రక్షణలు

- **లయన్ కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్) :** మృగాళ్లు తిరుగుతున్న నేటి సమాజంలో అమ్మాయిలకు జీవితకాల రక్షణ గొడుగుగా ఆత్మ రక్షణ నైపుణ్యాలు ఉపకరిస్తాయని లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు సత్యగ్రి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆల్ఫోర్స్ మహిళా కళాశాల లియో క్లబ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన "సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య అతిథి సందేశమిస్తూ దేశవ్యాప్తంగా చిన్నారుల నుంచి వయోభార మహిళల వరకు స్త్రీ సమాజం ఎదుర్కొంటున్న అత్యాచార కేసులకు సమాధానంగా ప్రతి యువతి తప్పనిసరిగా సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్చుకొని తనను తానే ధైర్య సాహసాలతో రక్షించుకో వాలని కోరారు. మృగాళ్లు భౌతిక దాడి చేసినపుడు తనను తాను ఎలా రక్షించుకొని ప్రమాదం నుంచి బయట పడాలో లియో క్లబ్బు సభ్యులు ప్రదర్శించి చూపగా విద్యార్థినులు తిరిగి ప్రదర్శించి చూపడం సంతోషదాయకమని పాఠశాల హెచ్ఎం రాజశేఖర్, ఉపాధ్యాయులు గాజుల రవిందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్, పిడీ తదితరులు కూడా పాల్గొన్నారు. లియో కనక్ ముందడా నేతృత్వంలో 15 మంది ఆల్ఫోర్స్ మహిళా కళాశాల విద్యార్థినిలు 12 రకాల ఆత్మరక్షణ టెక్నిక్స్ ప్రదర్శించి పాఠశాల విద్యార్థినులకు నేర్పారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం లియో జట్టును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో 120 మంది పాఠశాల 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులు పాల్గొని ఆత్మ రక్షణ పద్ధతులను ప్రయోగ పూర్వకంగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ పక్షాన నిర్వహించిన "పర్యావరణ కాలుష్యం పరిష్కార మార్గాలు అనే అంశంలో చిత్ర లేఖన పోటీల్లో విజేతలకు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

# గర్భిణులు సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

- **ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి**
- **ఇల్లంతకుంట ఎంపీడీవో పుల్లయ్య**



**జమ్మికుంట,సెప్టెంబర్ 27 ( నినాదం న్యూస్) :** గర్భిణులు సాధారణ ప్రసవాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఇల్లందకుంట ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. శుక్రవారం ఇల్లందకుంట మండలంలోని మాల్యాల,లక్ష్మాజీపల్లి గ్రామల మహిళలకు నిర్వహించిన 'శుక్రవారంసభ' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గ్రామంలోని గర్భిణీలకు సీమంతం నిర్వహించి పౌష్టికాహారం అందించారు..చిన్న పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎంపీడీవో పుల్లయ్య, మెడికల్ ఆఫీసర్ కాళీ చరణ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ గర్భిణులు పోషకాహారం తీసుకుంటూనే వ్యాయామం, యోగా చేస్తూ సమయానికి వైద్యుల సూచన మేరకు మందులు వాడాలని సూచించారు...అంగన్‌వాడీకేంద్రాల్లోని పిల్లల పోషణ స్థితిగతులను గుర్తించి తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సలహాలు అందించాలన్నారు. పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక ఆహారం అందించాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించి, పోషణ లోపంవల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పోషణ కార్యక్రమాలను మానిటరింగ్ చేసుకొని డ్యాష్‌బోర్డులో వివరాలు నమోదు చేయాలన్నారు. ..ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కాళీ చరణ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జ్యోతి,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్లు, గర్భిణులు,పిల్లలు పాల్గొన్నారు..

**ఎంపీడీవో కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఇల్లందకుంట ఎంపీడీవో కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఆయన ఆయన దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం దీక్ష చేపట్టారని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు..

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**మంథని సెప్టెంబర్ 27( నినాదం న్యూస్) :** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మంథని డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చిత్ర పటానికి పూల మాల వేసి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా తెలంగాణ స్వయంపాలన కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటాలు నడిపిన తొలితరం ఉద్యమనేతగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి అజరామరమని పేర్కొన్నారు.



రాజకీయవేత్తగా తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకు బాపూజీ నడిపిన రాజీలేని పోరాటాలు తెలంగాణ సోయి కలిగిన ప్రతి ఒకరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు గుండా విజయ లక్ష్మి పాపరావు, నక్క నాగేంద్ర శంకర్ చొప్పకట్ల హనుమంతు, వి.కే రవి వార్డు ఆఫీసర్లు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డిబావిలో గౌడసంఘ భవనానికి శంకుస్థాపన

**చౌటుప్పల్,సెప్టెంబరు 27(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలం గుండ్ల బావి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిబావి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో రూ.10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో గౌడ సంఘ భవనానికి మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ చౌటుప్పల్ మండల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్‌లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్,గుండ్లబావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేశము,గుండ్లబావి గౌడ సంఘం అధ్యక్షులు బాలాగోని ఆంజనేయులు గౌడ్,నందగిరి పరమేష్, మాధగోని రామస్వామి,పల్లె జంగయ్య, పల్లె శేఖర్, నందగిరి నరసింహ,నందగిరి మల్లయ్య పాల్గొన్నారు. గౌడ సంఘం భవనానికి 10 లక్షల రూపాయలు కేటాయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గౌడ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- సీసీ కెమెరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
- భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను నియంత్రించవచ్చని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. శుక్రవారం మంజూరునగర్ లో మేము సైతం సీసీ కెమెరాల ఏర్పాటుపై భూపాలపల్లి వర్తక, వాణిజ్య సంఘాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. భూపాలపల్లి ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే సూచనల మేరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటు వాటి ఆవశ్యకత ఉపయోగాల గురించి ఆయన వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేష్ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్థిక ఇబ్బందులు పరిష్కరించాలని

# కోరుతూ కార్యదర్శిల వినతి

- జిల్లా డిప్యూటీ సీఈఓకు వినతి పత్రం అందజేసిన కార్యదర్శిలు



**కోదాడ( అనంతగిరి), సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఆర్థిక సంవత్సరం 2023-24 సంబంధించి ఎస్ఎఫ్ సి నిధులు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరుతూ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష కు శుక్రవారం అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కార్యదర్శిలు వినతి పత్రం అందజేశారు. నిధులు లేకపోవడంతో పంచాయతీ పరిధిలోని ఎంపీడబ్ల్యు వేతనాలు, ట్రాక్టర్ ఈఎంఐలు సైతం కట్టలేకపోతున్నామన్నారు. అంతేకాకుండా ఇలాంటి అధికారిక ఆదేశాలు జారీ చేయకపోవడంతో... ఇతర శాఖలకు చెందిన ఉద్యోగులు అంగనవాడి ఆశ వివో ఏలు ఎలాంటి సర్వేలకు సహకారం అందించడం లేదని, వారు సహకారం అందించేలా పూర్తిస్థాయిలో ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

### భూ నిర్వాసితుల సమస్యలను

# తక్షణమే పరిష్కరించాలి



**చౌటుప్పల్,సెప్టెంబరు 27(నినాదం న్యూస్):** నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డిలు డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ భూనిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం లింగారెడ్డిగూడెంలోని శుభం ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ త్రిబుల్ఆర్లో భూములు ఇళ్ల స్థలాలు ఇండ్లు కోల్పోతున్న బాధితులను రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ను 28 నుండి 40 కిలోమీటర్లకు మార్చాలని డిమాండ్ చేశారు. జిఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మారుపాక రామలింగం, ఢల్లీ మాధవరెడ్డి ,బొడ్డు శ్రీనివాస్ రెడ్డి ,ఆకుల ధర్మయ్య ,ఉప్పాగుల రమేష్, చిన్న కొండూరు మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, చందగళ్ళ మల్లేశం, దొబ్బెటి రాములు, శ్రీనివాస్ రెడ్డి ,రామ్ రెడ్డి, దొనకొండ శంకర్, నర్సిరెడ్డి ,జాల శ్రీశైలం ,జంగయ్య ,వెంకటేశం, యాదయ్య ,శ్రీకాంత్ ,బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సైన తెలంగాణ వాధి కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)** : నికార్సన తెలంగాణవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన శాసన సభ్యత్వాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన నిఖార్సైన తెలంగాణ వాధి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. వారి సేవలను తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరువదన్నారు. అంతేకాక చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన జీవితాంతం కృషిచేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పల్లె దత్తాత్రేయ, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్,



రఘునందన్, బేతి గోపాల్, జల్దా లక్ష్మీనాథ్, రాములు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు బాబు గౌడ్, బిక్షపతి, వెంకట్ రెడ్డి, దాసు, బ్రహ్మానంద చారి, ప్రభాకర్, అజమ్, మెట్ల శ్రీను, తేరాల శ్రీనివాస్, మజ్జీ శ్రీనివాస్, నాని, హనుమంతు, డాక్టర్ నరేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజేష్, సభ్యులు హరి నారాయణ, వంగరి విష్ణు, భూదే రాజశేఖర్, మురళి, నరసింహులు, రవి, శివశంకర్, మల్లేష్, లక్ష్మీనారాయణ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- మహిళా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ యాదవ్, మునిసిపల్ కమీషనర్ డి.సౌజన్య ల పర్యవేక్షణలో నిజాంపేట్ మునిసిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛతా హి సేవా 2024 భాగంగా మమత హాస్పిటల్ వైద్యులు సరళ హెూమియో క్లినిక్ వారు మున్సిపల్ మహిళా కార్మికులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ ప్రాంతాల నుంచి నుంచి వచ్చిన మమత హాస్పిటల్ డాక్టర్లు రష్మీ, విపంచి, ప్రీతీ, సాయి పూజిత, డాక్టర్ సరళ హెూమియో క్లినిక్ డాక్టర్లు ఎమ్. విజయలక్ష్మి, సరళ కుమారి హాజరై ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన మందుల్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మమత హాస్పిటల్ సీఈవో శ్రీవిద్య, మేనేజర్ ఆంజనేయులు, మునిసిపల్ అధికారులు ఎస్.ఈ సత్యనారాయణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సుకృత రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రార్థబ్ సింగ్, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పాల్గొన్నారు.

## గౌడ సంఘం భవనానికి శంకుస్థాపన



**చౌటుప్పల్ సెప్టెంబర్ 27(నినాదం న్యూస్) :** చౌటుప్పల్ మండలం గుండ్ల బావి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డి భావి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో 10 లక్షల హెచ్ఎండిఏ నిధులతో గౌడ సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ చౌటుప్పల్ మండల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్,గుండ్లబావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాపురం వెంకటేశము, గుండ్లబావి గౌడ సంఘం అధ్యక్షులు బాలాగోని ఆంజనేయులు గౌడ్,నందగిరి పరమేష్, మాధగోని రామస్వామి,పల్లె జంగయ్య, పల్లె శేఖర్, నందగిరి నరసింహ,నందగిరి మల్లయ్య, గౌడ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌడ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ.. రెడ్డి బావి గౌడ సంఘం భవనానికి 10 లక్షల రూపాయలు కేటాయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మేము అడగగానే మా సంఘానికి 10 లక్షల కేటాయించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు అలాగే దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మా సంఘం తరపున అందరికీ కృతజ్ఞతలు అని తెలియజేశారు.

## విలువ గల వైర్లు దొంగలించిన ఇద్దరు నిందితులు అరెస్ట్



**కోదాడ, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** బీఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కోదాడ మండలం తొగరాయి సబ్ స్టేషన్ పరిధిలో స్తంభాల వైర్లు పూర్తిస్థాయిలో ధ్వంసం అయ్యాయి. విద్యుత్ సరఫరా కోసం కోదాడ ఏడి సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి కండక్టర్ వైరు ఏపీ కేబుల్ తెప్పించి కాంట్రాక్టర్ల ద్వారా పనిచేయిస్తున్నారు. ఈ క్రమంలో మిగిలిన వైరు మొత్తం కోదాడ మండలం తొగర్రాయి సబ్ స్టేషన్ పరిధిలో భద్రపరిచారు. ఇదే అదునుగా భావించిన వెలదండ గ్రామానికి చెందిన దాసరి వంశీ, తొగరై గ్రామానికి చెందిన నామాల వీరబాబు ఇరువురు కలిసి సబ్ స్టేషన్ లో గల కండక్టర్ వైరు 2200, ఏబి కేబుల్ 321( మొత్తం విలువ 1,10,000) దొంగిలించారు. వీరబాబు కు ఆటో ఉండటంతో ఆటోలో తరలించి వీరబాబు ఇంట్లో దాచిపెట్టారు. శుక్రవారం వంశీ వీరబాబు అట్టి కేబుల్ అమ్మటానికి ఆటోలో విజయవాడ వెళుతుండగా శుక్రవారం ఉదయం సమయంలో నల్లబండగూడెం రామాపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి పట్టుకొని వారిద్దరిని రిమాండ్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఏడి కోదాడ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కేసును చాకచక్యంగా చేదించి ప్రభుత్వ సొమ్మును స్వాధీనం చేసుకున్న రూరల్ సిఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ రెడ్డిని సిబ్బందిని డిఎస్పి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)** : స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం దార పోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ లో దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మణ్ బాపూజీ వేడుకల్లో కులం హనుమంత రెడ్డి హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన సేవలను గుర్తు చేశారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గణేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణగౌడ్, రషీద్, రవీందర్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, బుచ్చిరెడ్డి, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, రామకృష్ణ, భరత్, మురళి, శ్యామ్, మహిళా నాయకురాలు కౌసల్య, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు, మెటీరియల్ పంపిణీ

- **ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలి**
- **సింగపురం మహేష్**



**చేవెళ్ల సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని సింగపురం,రమేష్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలం తలారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు శుక్రవారం సింగపురం గ్రామానికి చెందిన కే.మహేష్ మానవతా దృక్పథంతో పలకలు,నోట్ బుక్స్,స్టేషనరీ వస్తువులు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నేర్చుకున్న చదువు వెలకట్టలేనిదని,ప్రాథమిక విద్యా బలోపేతం చేస్తే విద్యార్థులు భవిష్యత్తులో ఎంతో చక్కగా రాణించగలుగుతారని,ప్రభుత్వ పాఠశాలలు పాఠశాలలో చదివే విద్యార్థులంటే మాకెంతో గౌరవమని,మేము కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువును అభ్యసించామని,మాకు తోచినంతగా మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ సార్ చేతుల మీదగా తలారం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలకలు,నోట్ బుక్స్ పాఠశాలకు కావలసిన స్టేషనరీ వస్తువులను ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో...అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కే.లక్ష్మి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

- **బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి**



**చౌటుప్పల్,సెప్టెంబరు 27(నినాదం న్యూస్):** సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్, చౌటుప్పల్ రూరల్, నారాయణపూర్ మండలాల సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం శుక్రవారం బేతి సుభాష్‌రెడ్డి ఫామ్ హౌజ్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మనోహర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో రాజకీయ మైదానం ఖాళీ కనిపిస్తున్నదని, ఈ ప్రభుత్వం సమీక్షలతోనే సరిపుచ్చుతున్నది తప్ప, సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటివరకు పూర్తిగా రుణమాఫీ కాలేదని, వరి కోతలు ప్రారంభం కావస్తున్న రైతులకు రైతుబంధు వేయలేదని, తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ నీతి నిజాయితీ గల పార్టీ అని, క్రమశిక్షణ గల కార్యకర్తలు ఉన్న పార్టీ అని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి అధికారం చేపడుతుందని ఆయన అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 32 కోట్ల ఓట్లు పొందినదని, కావున ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి అందరిని బిజెపిలో సభ్యులుగా చేర్చాలని కోరారు. అక్టోబర్ 5 వరకు మునుగోడు నియోజకవర్గం అత్యధిక సభ్యత్వం చేసిన నియోజకవర్గంగా ఉండాలని కార్యకర్తలను కోరారు. అనంతరం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది. మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ దూడల భిక్షం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి , నల్లగొండ జిల్లా సభ్యత్వ ప్రముఖ్ తుళ్ళ వీరేందర్ గౌడ్ , వివిధ మండలాల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, సుర్వి రాజు గౌడ్, రమణగొని శంకర్, బచ్చనగొని దేవేందర్ యాదవ్, పోలోజు శ్రీధర్ బాబు, బత్తుల జంగయ్యగౌడ్, సభ్యత్వ ప్రముఖులు ఆలే చిరంజీవి, భాస్కర నరసింహ, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాయతి రమేష్ గౌడ్, కైరంకొండ అశోక్, కంది లక్ష్మారెడ్డి, కట్ట కృష్ణ, జగత్, ఆతుకూరి రాములు, ఫకీరు శ్రీనివాసరెడ్డి, ఉప్పు ఆంజనేయులు, కడారి ఐలయ్య, పర్ణ శ్రీనివాసరెడ్డి, కంచర్ల వెంకటరెడ్డి, వంగాల రమాకాంత్, వరగంటి భానుప్రకాష్, బడుగు ధనుంజయ, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, పాలెం అశోక్, కానుగు శేఖర్, కానుగు కొండల్, గుండబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం) :** ప్రతినిధి శేరిలింగంపల్లి లోగల జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని తదితర డివిజన్ లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అందుకు జోనల్ కమీషనర్ సానుకూలంగా స్పందించి పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఒకే వీది కుక్క, ఇద్దరిపై దాడి



**చేవెళ్ల సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్ ):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఇంద్రారెడ్డి చౌరస్తాలో రంగారెడ్డి కాలనీకి చెందిన సూరత్ సింగ్ 15 సంవత్సరాల బాలుడిపై వీధి కుక్క దాడి చేసింది. కుక్క దాడిలో బాలుడికి కాలికి గాయమవగా,ఇది గమనించిన ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ కిరణ్ బాలుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కుక్క కాటు వల్ల రాబిస్ వ్యాధి సోగకుండా ప్రధమ చికిత్స చేయించారు. బాలుడి దాడి చేసి కరిచిన అదే కుక్క కొద్ది సమయం లోనే మయం వ్యవధిలోనే శంకర్ నాథ్ అనే 30 సంవత్సరాల యువకుడిని కరవగా, అతడు పెరుగైన వైద్యం కొరకు చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. బాధితతడు మాట్లాడుతూ చేవెళ్ల పట్టణ కేంద్రంలో వీధి కుక్కలు స్వైర గుంపులు గుంపులుగా విహారం చేస్తున్నాయని, నడిరోడ్డు పైన వెళ్లాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలని స్థానికులు అధికారులు కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# మిస్సింగ్ కేసులు నమోదు





**చౌటుప్పల్,సెప్టెంబరు 27(నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలంలో రెండు మిస్సింగ్ కేసులు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు. చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడైన జెర్రిపోతుల నర్సింహ(47) ఈనెల 17నుండి ఇంటి నుండి వెళ్ళి తిరిగి రాలేదని ఆమె భార్య జెర్రిపోతుల యాదమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా తంగడపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ యూసుఫ్‌ఖాన్ కుమారుడు మహ్మద్ సమీర్ (20) ఈనెల 26న డబ్బులు విత్‌డ్రా కోసమని చౌటుప్పల్‌కు వెళ్ళి తిరిగి రాలేదని తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

### విలువ గల వైర్లు దొంగలించిన

# ఇద్దరు నిందితులు అరెస్ట్



**కోదాడ, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** బీఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కోదాడ మండలం తొగరాయి సబ్ స్టేషన్ పరిధిలో స్తంభాల వైర్లు పూర్తిస్థాయిలో ధ్వంసం అయ్యాయి. విద్యుత్ సరఫరా కోసం కోదాడ ఏడి సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి కండక్టర్ వైరు ఏపీ కేబుల్ తెప్పించి కాంట్రాక్టర్ల ద్వారా పనిచేయిస్తున్నారు. ఈ క్రమంలో మిగిలిన వైరు మొత్తం కోదాడ మండలం తొగర్రాయి సబ్ స్టేషన్ పరిధిలో భద్రపరిచారు. ఇదే అదునుగా భావించిన వెలదండ గ్రామానికి చెందిన దాసరి వంశీ, తొగర్రై గ్రామానికి చెందిన నామాల వీరబాబు ఇరువురు కలిసి సబ్ స్టేషన్ లో గల కండక్టర్ వైరు 2200, ఏబి కేబుల్ 321( మొత్తం విలువ 1,10,000) దొంగిలించారు. వీరబాబు కు ఆటో ఉండటంతో ఆటోలో తరలించి వీరబాబు ఇంట్లో దాచిపెట్టారు. శుక్రవారం వంశీ వీరబాబు అట్టి కేబుల్ అమ్మటానికి ఆటోలో విజయవాడ వెళుతుండగా శుక్రవారం ఉదయం సమయంలో నల్లబండగూడెం రామాపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి పట్టుకొని వారిద్దరిని రిమాండ్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఏడి కోదాడ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కేసును చాకచక్యంగా చేదించి ప్రభుత్వ సొమ్మును స్వాధీనం చేసుకున్న రూరల్ సిఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ రెడ్డిని సిబ్బందిని డిఎస్పి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు

## గుంతలమయమైన చౌదర్ పల్లి రోడ్డు



**కొడంగల్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండలం లోని చౌదర్ పల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డు గుంతలమయమైంది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు.ప్రధాన రహదారి నుండి పూర్యనాయక్ తండా వరకు చాలా చోట్ల రోడ్డు తెబ్బతిన్నదని, పెద్ద పెద్ద గుంతలు పడ్డాయని ఈ గుంతలను దాటుతూ గ్రామానికి చేరుకోడానికి చాలా ఇబ్బందులు అవుతున్నాయని వారు అంటున్నారు.గ్రామ శివారులో రెండు భారీ క్రషర్ మిషన్లు ఉండడం వల్ల ఈదారి గుండా అధిక లోడుతో లారీలు, టిప్పర్ వంటి వాహనాలు ఎక్కువగా తిరుగుతుంటాయి. అధిక లోడు వాహనాలు తిరగడం వల్లనే రోడ్డు గుంతలు పడుతుందనీ గ్రామప్రజలు వాపోతున్నారు.

### మరమ్మతులు చేయించాలి

**గోలెపు వెంకటయ్య,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ**



ఇక్కడ రెండు క్రషర్ మిషన్లు ఉన్నాయి. కంకర బూస వంటి ముడి సరకులు ఇక్కడి నుంచే చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా అవుతుంది. ఎక్కువ మొత్తంలో అధిక లోడుతో కూడిన వాహనాలు తిరగుతుండడం వల్ల రోడ్డు గుంతలమయమైంది. రాకపోకలకు, ముఖ్యంగా పొద్దంతా కూలి పనులు చేసుకుని రాత్రి పూట ఇంటికి చేరుకునే సమయంలో వాహనాలు నడిపేందుకు ఇబ్బందులు అవుతున్నాయి. కాబట్టి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలి.

# కేంద్ర ప్రభుత్వం స్పందించి హైడ్రాను ఆపాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాతో నివాస గృహాలు కూల్చివేతకు గురైన పేదల బతుకులు చిద్రమవుతున్నాయని వెంటనే హైడ్రాను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో అధికారులు ఇళ్లను మార్కింగ్ చేయడానికి వస్తే స్థానిక ప్రజలు అడ్డుకున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు కోల్పోవడంతో ఎంతోమంది నిరుపేదలు ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో నిరాశ్రయులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజల కన్నీటికి కారణమయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో హైడ్రమాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాతో ఎంతోమంది తమ నివాసాలను కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైడ్రా కొనసాగితే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజల ఇళ్లను కూల్చితే పేదల ఆత్మహత్యలతోపాటు పేదల తిరుగుబాటు కూడా ప్రభుత్వం చవిచూడక తప్పదని హెచ్చరించారు. బడా నాయకుల ఆస్తులను కాపాడుతున్న రేవంత్ రెడ్డి పేదల ఇండ్లను కూల్చడం విడ్డూరంగా ఉందన్నారు. హైడ్రా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరా లోచించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో హైడ్రా పేరుతో నిరుపేదల, ప్రజలపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని ప్రజలను కాపాడడంతోపాటు హైడ్రాను ఆపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సహోదరుడు దేవత కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటి కిరణ్ షాప్ వెంకట్ రెడ్డి పట్టణ కార్యదర్శి మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ ఎండి రషీద్ శేఖర్ నీలయ తదితరులు పాల్గొన్నారు.

### బహదూర్ పల్లి లో అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, పేద ప్రజలకు

# డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలి

### కూన శ్రీశైలం గౌడ్ కు వినతి పత్రం



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో స్థానికంగా అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, స్థానిక ప్రజలకు కేటాయింపులు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు శుక్రవారం షాపూర్ నగర్ లోని నివాసంలో స్థానిక నాయకులు, దళిత సంఘాల నాయకులు వినతీ పత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులకు, పేదలకు ఒక బ్లాకు - 120 ఇండ్లు కేటాయిస్తామని గత ప్రభుత్వ నాయకులు అధికారులు హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు వారు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు..ఇప్పటికీ ఒక బ్లాకు ఖాళీగా ఉందని మాజీ ఎమ్మెల్యేకు తెలిపారు. దానికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ విషయాన్నీ జిల్లా ఇంఛార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ గార్ల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో అర్హులైన పేదలకు న్యాయం జరగలేదని దానిపై విచారణ జరిపిస్తామని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షులు కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాదు యాదవ్, దళిత సంఘాల నాయకులు మహేందర్, రాహుల్, నర్సింగరావు, బిక్షపతి, శ్రీరాములు, ఈశ్వర్, ప్రభు, కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణ పాత్ర ధారణలో పీసపాటికి రారెవరూ సాటి



పీసపాటి నరసింహమూర్తి (1920 జూలై 10 - 2007 సెప్టెంబర్ 28) పేరుపొందిన రంగస్థల నటులు. తెలుగు నాటక రంగంలో శ్రీకృష్ణ పాత్రదారిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న గొప్ప నటుడు. పద్యగానంలో తనకంటూ ఒక ఒరవడిని సృష్టించుకున్న నటులు. పీసపాటి నరసింహమూర్తి, విజయనగరం జిల్లా బలిజిపేట మండలం, వంతరాం గ్రామంలో 1920, జూలై 10న జన్మించారు. ప్రారంభంలో ఆకాశవాణిలో పనిచేశారు. 1938లో రంగూన్‌రౌడీ నాటకంలో కృష్ణమూర్తి పాత్ర ద్వారా పీసపాటి నాటకరంగం లోకి అడుగు పెట్టారు. 1946లో పాండవోద్యోగ విజయాలు నాటకంలో మొదటి సారిగా శ్రీకృష్ణుడి పాత్ర ధరించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు రెండు పర్యాయాలు సంగీత నాటక అకాడమీలో సభ్యత్వం ఇచ్చి గౌరవించింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం 1993లో ఆయనను కళాప్రపూర్ణ ఇచ్చి సత్కరించింది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు వేలాది ప్రదర్శనలు ఇచ్చిన పీసపాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తిరుపతి వేంకట కవులు, కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ వంటివారు ఎంతగానో అభినందించారు.

ఎన్.టి.రామారావు పీసపాటి శ్రీకృష్ణ పాత్ర నటనను చూసి మెచ్చుకున్నారు.

పాండవోద్యోగ విజయాలతో పాటు గౌతమ బుద్ధ, లవకుశ, తారా శశాంకం, చింతామణి లాంటి నాటకాలు అనేకం వేసినా, పీసపాటికి ఎనలేని కీర్తి కృష్ణుని పాత్ర వల్లే వచ్చింది. అత్యుత్తమ కృష్ణునిగా ఉద్యోగ విజయాల నాటక రచయితల్లో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి నుంచి అవార్డు అందుకోవడం, టంగుటూరి ప్రకాశం నటరాజు విగ్రహాన్ని బహుమతిగా ఇవ్వటం, బిలాస్‌పూర్లో తెలుగురాని ఒక బెంగాలీ జంట నాటకం చూసి, గ్రీన్ రూమ్‌లో ఇతనిని తనివితీరా ముద్దాడడం తన జీవితంలో మరపురాని సంఘటనలుగా పీసపాటి పేర్కొన్నారు. పద్య గానంలో పీసపాటి అనేక మార్పులు తీసుకు వచ్చారు. పీసపాటి కృష్ణుడి వేష ధారణలో కూడా మార్పులు తీసుకు వచ్చారు. దేహానికి అంటిపెట్టుకుని ఉండే నీలపు రంగు చొక్కా ధరించి నిజంగా నీలపు కృష్ణుడేననే భ్రమ కల్పించారు.

పీసపాటి 1987-1993 కాలంలో బొబ్బిలి మండలం, రాముడువలస గ్రామానికి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1995లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి ఆయనకు నాటక రంగంలో విశిష్ట పురస్కారం లభించింది. పీసపాటి నరసింహ మూర్తి 2007, సెప్టెంబర్ 28న మరణించారు.